తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
సోమవారం
24 మార్చి 2025
Follow :



# సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవం

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**వనపర్తి బ్యూరో మార్చి 23 (జనంసాక్షి) :** సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. ఆదివారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ శతజయంతి సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొందరు కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని అంటున్నారని, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదన్నారు. అధికారం కోసంరోజుకోపార్టీ మారే వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని,కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారం లేకపోయినా సిపిఐ వందేళ్లుగా సజీవంగా ఉందన్న విషయం వారు తెలుసుకోవాలన్నారు. దేశంలో జనతా పార్టీ, లోక్ దళ్, స్వతంత్ర పార్టీ అధికారంలో కొంతకాలం ఉన్నాయని, అధికారం పోగానే కనుమరుగయ్యాయని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లుహిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేయటం నీచమన్నారు.రాముడు హిందూమతం 500 ఏళ్ల కింద పుట్టిందని, బిజెపి వందేళ్ళ క్రితం పుట్టిందని, బిజెపి లేకముందు ప్రజలు రామున్ని దేవున్నిగా కొలిచారని, హిందూ మతాన్ని ఆచరించారని గుర్తు చేశారు. ప్రజలు గమనించాలన్నారు. కష్టజీవుల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోందని, సంపన్న వర్గాల వారు ఉండే బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతలకు కమ్యూనిస్టు పార్టీలు అంటే కంటగింపు అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ తదితర పార్టీలు కమ్యూనిస్టు పార్టీని వాడుకొని మోసం చేశారని విమర్శించారు. మోసపోవటం కమ్యూనిస్టు పార్టీల వంతైందన్నారు. పెద్ద దొంగ కంటే చిన్న దొంగ మేలు అన్నట్టు బిజెపి, బీఆర్ఎస్ లు అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టామన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్పై విమర్శల దాడి చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్తో పొత్తులు శాశ్వతం కాదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులు సొంతంగాపోటీ చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలను ఆదరించి అభిమానించేవారు కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ.. బిజెపి మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలన్నారు. దేశ సంపదను సంపన్నులకు దోచిపెడుతోందన్నారు. సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షత వహించారు. సభకు ముందు వనపర్తి శ్వేతా నగర్ సిపిఐ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ రాజీవ్ చౌక్ ఇందిరాపార్క్ వివేకానంద చౌక్ మీదుగా దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ఎర్రజెండాలు ఎర్ర చీరలు కండువాలు ధరించి డప్పు వాయిద్యాలతో మహిళలు నృత్యం చేస్తూ, పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, అబ్రహం, మోష, రాబర్ట్, గోపాలకృష్ణ, శ్రీహరి,ఎత్తం మహేష్, రవీందర్, కృష్ణవేణి, గీత, కుతుబ్, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ, దంగు కుర్మయ్య, యూసఫ్, కాకం బాలస్వామి, నరేష్, వంశి, భూమిక, శిరీష, సహదేవుడు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.





# మహా రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన

### అత్యవసరంలో పేదలకు ఉపయోగం : ఎస్సై పాండు

**జోగిపేటమార్చి23( జనం సాక్షి) :** జోగిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా రక్తదాన శిబిరాన్ని అపూర్వ స్పందన లభించింది. మహనీయులైన భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధులు సుఖదేవ్ థపర్, భగత్ సింగ్, శివరాంరాజు గురుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ పాండు ప్రారంభించారు. నిర్వహించిన రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున రక్తం ఇచ్చేందుకు యువకులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ పాండు మాట్లాడుతూ రక్తం ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో యువకులు రావడం అభినందనీయమన్నారు. మన రక్తం మనల్ని బతికిస్తుందని, ప్రాణపాయ స్థితిలో ఉన్న ఇతరులకు జీవనం నిలబెడుతుందన్నారు. ప్రాణాలను తిరిగిచ్చే రక్తాన్ని దానం చేయడం మహా దానమన్నారు. జోగిపేట పోలీస్ శాఖ



ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన మహా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. యువత, యువకులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు 70 మంది వరకు పెద్ద సంఖ్యల విచ్చేసి శిబిరంలో రక్తదానం చేశారు. ఎస్ఐ పాండు, ఏఎస్ఐ గౌసోద్దీన్, హెడ్ కానిస్టేబుళ్లు వేణుగోపాలరావు, భూమన్న ప్రతాప్, పోలీస్ సిబ్బంది రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. రక్తదానం ఇచ్చిన వారందరికీ ఎస్ఐ పాండు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. జరిగిన మహా రక్తదాన శిబిరంలో 70 మంది నుంచి సంగారెడ్డి జనరల్ ఆసుపత్రి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ వారు రక్తాన్ని సేకరించారు.

# వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సిపిఐ

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**కొమురవేల్లి (జనంసాక్షి) :** వంద సంవత్సరాల సుదీర్ఘమైన పోరాట చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తెలిపారు. ఈనెల 25న చేర్యాల మండల కేంద్రంలో జరిగే సిపిఐ వార్షికోత్సవ సభ సందర్భంగా అయినా పూర్, రాంసాగర్, కొమురవెల్లి గ్రామాలలో సిపిఐ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.



1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు గడిచిందని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు 2025 సంవత్సరం మొత్తం పార్టీ శత వార్షికోత్సవాలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 25న చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుంచి అంగడి బజార్ షాదిఖాన ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు మంద పవన్, మాజీ ఎమ్మెల్యే సీ.హెచ్ రాజారెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ కొమురవెల్లి మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య, మల్లం అంజయ్య, జయాల యాదయ్య, ఎల్లయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ఫోకస్





**నాగర్‌కర్నూల్, మార్చి 23(జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని సూపర్ మార్కెట్లలో నాసిరకమైన వస్తువులతో పాటు కాలం చెల్లిన వస్తువులను అమ్మకాలు జరుపుతున్నారని ఫిర్యాదులు అందడంతో శనివారం నాగర్ కర్నూల్ ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి మనోజ్ జిల్లా కేంద్రంలోని మోర్ సూపర్ మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులోని వస్తువులను నాణ్యత ప్రమాణాలు కాలం చెల్లిన బార్కోడ్ వంటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మోర్ సూపర్ మార్కెట్ పై కేసు నమోదు చేయడంతో పాటు మరికొన్ని పదార్థాలను టెస్టింగ్ కోసం ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరిసరాల్లో ఉన్న ఆన్ ఆన్ టీ, టీ స్టాల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజారోగ్యంపై ప్రభావం చూపే నాసిరకమైన టీ పొడి వాడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. టీ గ్లాసులు వాటర్ జగ్గు ఇతర పరిసరాలు చూసి శుభ్రత పాటించాలన్నారు.



## వధువరులను ఆశ్వీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

**నంగునూర్ మార్చి 23 జనంసాక్షి** : నవతెలంగాణ సీనియర్ విలేకరి సొప్పరి రాములు -మంజుల రెండో కుమారుడు హరిచరణ్ -కృష్ణవేణి ల వివాహం ఇటీవలే జరిగిన విషయం తెలిసిందే. ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విలేకరి ఇంటికి వెళ్ళి వధువరులను ఆశ్వీర్వదించారు.ఆయన తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేలేటి రాధాక్రిష్ణ శర్మ,కొండం సంపత్ రెడ్డి,పాల సాయి రాం,గుండు భూపేష్, నంగునూరు సోసైటి చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, మాజీ కౌన్సిలర్లుబర్లమల్లిఖార్జున్ ,అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో పేద రెడ్డి యువకులకు అవకాశం కల్పించాలి



**నంగునూరు మార్చి 23 జనం సాక్షి :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల యువకులకు మాత్రమే అవకాశం కల్పించడం జరిగింది. ఈ పథకంలో నిరుపేద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువకులకు కూడా అవకాశం కల్పించాలని తిమ్మాయపల్లి రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాల యువకులు ఉన్నారు. వారికీ ఉపాధి లేక వలస వెళ్లి బతుకుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. ప్రభుత్వం ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రాదిపాదికన కాకుండా రేషన్ కార్డ్ వున్నా ప్రతి ఒక్క రెడ్డి యువకునికి రాజీవ్ వికాసం పథకంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని రెడ్డి సంఘ సభ్యులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, రెడ్డి సామాజిక వర్గ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు



**హుస్నాబాద్,మార్చి23(జనంసాక్షి) :**ఏఐవై ఎఫ్ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు విప్లవ వీరుల చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం..ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు.భగత్ సింగ్ జీవిత చరిత్ర ను నేటి విద్యార్థులు, యువత అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చల శ్రీనివాస్, ఏఐ వైఎఫ్ నాయకులు సంగ రాజు యాదవ్, ఎండీ ఆలీ బాయ్ సుంక రాజు, నజీర్, బాల కిషోరాలు విప్లవ్, ధ్రువ, సై పాన్, అరవింద్,అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి



**కృష్ణ /చారకొండ, మార్చి 23 (జనం సాక్షి):** షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో పివైల్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పివైల్ (ప్రగతిశీల యువజన సంఘం) జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఆనంద్ మాట్లాడుతూ... బ్రిటిష్ బానిస సంకెళ్లు తెంచి భారత దేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర, స్వేచ్ఛ, సమానత్వం కాంక్షించిన ఉరికంబానీ ముద్దాడి ప్రాణాలనే తృణాప్రాయంగా అర్పించారు. అన్ని అన్నారు. నేడు దేశాని పాలిస్తున్న పాలకులు చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగులు గా నిలబెట్టి మతాల, కులాల పేరుతో గొడవలు రాజేసి నిందితులుగా తయారు చేస్తున్నారు. కాబట్టి దేశ ప్రజలు అలోచించి మన యువకులకు భగత్ సింగ్ స్ఫూర్తి నింపి సరైనా మార్గం లో నడిపించాలని అన్ని అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ, యువత అమెరికా వెలితే ట్రంప్ సంకెళ్ళతో పశువులతో మాదిరిగా దేశంలో వదిలి వెలితే మన ప్రధాన మంత్రి దేశభక్తి ఏమైందో ఆలోచించాలి అన్ని అన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు, మరి ఇప్పటికి ఎక్కడ కూడా ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసి దేశంలో నిరుద్యోగ రెట్ రోజురోజుకు పెరిగిపోతుంది. మరి ఎందుకోసం భర్తీ చేయడం లేదో మనం ఆలోచించాలి.ఈ కుహనా దేశ భక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన బాధ్యత నేటి యువత, విద్యార్థి, ప్రజల మీద ఉంది. భగత్ సింగ్ స్ఫూర్తి ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమం శివశంకర్ మంజునాథ్ కుమ్మరి మల్లికార్జున్ జి మహాదేవ్ తాయప్ప తిప్పయ్య ఎన్ శివకుమార్, వై తిమ్మప్ప, డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



**చారకొండ మండల కేంద్రంలో..**

భగత్ సింగ్ ఆశయాలను ఆలోచనలను యువత సూర్తిగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడ కలను ఘనంగా జరుపుకొన్నారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చారకొండ, వంగూరు మండలాల సీపీఐ కార్యదర్శులు ఏసారపు ఆశోక్ గౌడ్, జాజాల శ్రీను, హరినాథ్ రాజు, డాక్టర్ చిలివేరు సత్యం, వీరబొమ్మ శ్రీనివాసులు, రేజింతల నర్సింహా, పార్థసారథి, దశరథం, గుండె ముత్యాలు, సత్తార్, లక్ష్మయ్య, వెంకటయ్య, ఎం. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రఘునందన్ రావు వందేళ్లు చల్లగా ఉండాలి

**తూప్రాన్ మార్చి 23( జనం సాక్షి) :** మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన జన్మదిన వేడుకలను పార్టీ రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన వందేళ్లు తెల్లగా ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకు అంకితం అవ్వాలని బంగారమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు ఆయన మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రఘునందన్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు వర్గంటి మురళి ముప్పిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ సాదు సత్య నారాయణ కాలేకల్ నాయకులు కొత్తూరు మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా ఎంపీ జన్మదిన వేడుక



**పాపన్నపేట,మార్చి 23(జనంసాక్షి):** పాపన్నపేట మండల కేంద్రంలో ఆదివారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకను భాజపా శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు.కార్యకర్తలు కేకు కట్ చేశారు.వనదుర్గమ్మ ఆశీస్సులతో ఎంపీ ప్రజలకు మరిన్ని సేవాలు అందించాలని వారు ఆకాంక్షించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు.రూ.45 లక్షలు మంజూరుతో తొమ్మిది గ్రామాలలో సిసి రోడ్ల పనులు జరుగుతున్నాయని అన్నారు.ఇందులో భాగంగా భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు,నాయకులు వడ్ల సంతోష్ చారీ,ఆకుల సుధాకర్,దుర్గాప్రసాద్,బాగేష్,నరేష్ తదితరులు ఉన్నారు.



## నేటి నుంచి శ్రీ భద్రకాళి సహిత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 23( జనం సాక్షి) :** సంగారెడ్డి మండలంలోని అంగడిపేట గ్రామంలో గల శ్రీ భద్రకాళి సహిత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 24 సోమవారం నుంచి వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ తెలిపారు. సోమవారం నుంచి ఆలయ ప్రాంగణంలో అఖండ జోతి ప్రజ్వలన నంది ధ్వజారోహణ ,గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవాచనము, నాంది సమారాధన, అంకురారోపణ, సప్తమాతృకపూజా, నవగ్రహ ఆరాధన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, మహామంగళ హారతి, తీర్థప్రసాద వితరణ శ్రీశ్రీశ్రీ పూజ్య రాజయోగి వెంకటస్వామి రుస్తుంపేట వారిచే ప్రవచనములు,భజన కార్యక్రమము, అగ్నిగుండ ప్రజ్వలనము,స్వామివారి పల్లకి సేవ, నందిగోల, ఊరేగింపు, అగ్నిగుంద ప్రవేశము శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవము, సామూహిక కుంకుమార్చన, మహా మంగళ హారతి, తీర్థప్రసాదము,అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.శ్రీ భద్రకాళి సహిత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి శాశ్వత కళ్యాణోత్సవ రుసుము రూ.1116/, కుంకుమార్చన రూ. 51 పూజలు చేయించే భక్తులు ఒకరోజు ముందుగా ఆలయ అర్చకులు సంప్రదించాలని సూచించారు.

# బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసంలో అంబేద్కర్ జాతర

**నాగర్ కర్నూల్, ఆర్సీ, మార్చి 23(జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) సెంట్రల్ కో - ఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద్ రావు అధ్యక్షతన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో, నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ మరియు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట్ అసెంబ్లీ కమిటీల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెంట్రల్ కో ఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద్ రావు మాట్లాడుతూ, ఏప్రిల్ మొదటి వారం వరకూ అన్ని అసెంబ్లీ కమిటీలు, జిల్లా కమిటీనీ పూర్తి చేయాలని కోరారు. ఏప్రిల్ మొదటి వారంలో హైదారాబాద్ కు రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ కమిటీలను సమీక్ష చేయడానికి బిఎస్పీ జాతీయ సమన్వయకర్త, ఎంపీ రాజ్యసభ రాంజీ గౌతమ్ రానున్నారని అన్నారు. అప్పటిలోగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి అసెంబ్లీ, జిల్లా కమిటీలను పూర్తి చేయాలని పిల్పుపునిచ్చారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్






మాట్లాడుతూ, ఏప్రిల్ మాసంలో మాన్యవర్ కాన్షీరాం, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిభాపూలే ల జయంతుల సందర్భంగా జిల్లా కేంద్రంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జాతర ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతర ద్వారా బహుజనులకు రాజ్యాధికారం ఆవశ్యకతను తెలియ పరుస్తామని పేర్కొన్నారు. తదనంతరం బిఎస్పీ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీ హర్ష ముదిరాజ్ ను, కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ గా మీసాల రమేష్ లను బిఎస్పీ జిల్లా అధ్యక్షులు, సెంట్రల్ కో ఆర్డినేటర్ గారి సమక్షంలో నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల దర్మేందర్, జిల్లా ఇంచార్జ్ పృధ్వీరాజ్, జిల్లా కోశాధికారి వెంకటేష్, అసెంబ్లీల ఇంచార్జ్ లు మోహన్ రెడ్డి, కృపానందం, అసెంబ్లీల అధ్యక్షులు కళ్యాణ్, మల్లయ్య, బాలు, కురుమయ్యలతో పాటు నాగర్ కర్నూల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్, నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అదుపుతప్పి బోల్తాపడిన లారీ



**చారకొండ, మార్చి 23 (జనం సాక్షి)** అదుపుతప్పి లారీ బోల్తా పడిన సంఘనటన చారకొండ మండలంలోని జూపల్లి సమీపంలోని జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకొంది. ఎస్ఐ శంషోద్దిన్ తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి నుండి దేవరకొండ వైపు ఐరన్ లోడుతో వెళ్తున్న లారీ జూపల్లి సమీపంలో అదుపుతప్పి రోడ్డుకు రక్షణగా ఉన్న ఇనుప ర్యాంపును ఢీ కొట్టి రోడ్డుపై అడ్డంగా పడింది. లారీ డ్రైవర్ శైలేష్ స్వామికి స్వల్పంగా గాయాలయ్యాయి. లారీలో ఉన్న ఐరన్ రాడ్డు చెల్ల చెదురుగా రోడ్డుపై పడ్డాయి. లారీ ముందు వెళ్తున్న ఆటో వెనక భాగంలో ఇనుప ర్యాంపు ఎగిరి వచ్చి పడడంతో ఆటో వెనక భాగం ధ్వంసం అయింది. అందులో ప్రయాణిస్తున్న అంజయ్యకు ఎడమ చేతి విరిగింది. మరో ఇద్దరికి సల్వ గాయాలు అయ్యాయి. గాయాలు అయిన వారిని అంబులెన్సులో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ రోడ్డుకు అడ్డంగా పడడంతో కల్వకుర్తి, దేవరకొండ వైపు కిలోమీటరు మేర వాహనాల రాకపోకలు నిలిచాయి. పోలీసులు, స్థానికులు రెండు గంటల పాటు శ్రమించి ఎక్సవేటర్ సహాయంతో లారీని పక్కకు తొలగించారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా చేశారు. ఆటో డ్రైవర్ లోకిలాల్ నాయక్ పిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరపుతున్నట్లు ఎస్ఐ శంషోద్దీన్ తెలిపారు.

# రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు



**మక్తల్, మార్చి 23 (జనంసాక్షి) :** తెలంగాణ రైతులను బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రుణమాఫీ చేస్తామని మోసం చేశారని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాం అని రైతులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని అసెంబ్లీ సాక్షిగా మోసం చేశారని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్లు చరిత్రలో లేదు అని అన్నారు. ముఖ్యమంత్రి స్పందించి వ్యవసాయ శాఖ మంత్రి రుణమాఫీ పై చేసిన ప్రకటనను ఖండించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల పైన ఉన్న రైతులకు కూడా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బాలకిష్టయ్య, తాయప్ప, రాఘవేంద్ర, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ద్యాపనిఖిల్ రెడ్డి ఆర్థిక సహాయం



**ఊర్కొండ మార్చి 23 ( జనం సాక్షి ) :** మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన జెల్లా జంగమ్మ, జగబోయినపల్లి గ్రామానికి చెందిన కంటు విష్ణువర్ధన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 5000/-చొప్పున పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగొండ సుధాకర్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు సయ్యద్ హైమద్, నాయకులు శ్యామ్ గౌడ్ , రాంరెడ్డి , అంజి రెడ్డి , రాజేందర్ రెడ్డి ,ఖయ్యుమ్ సాహెబ్, తరుణ్ రెడ్డి, శ్రీనివాస్, ఖాసిం, అజహర్, జనార్దన్ రెడ్డి,మధురెడ్డి, అఖిల్, వెంకటేష్, తిరుపతయ్య, విక్కీతదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు




**గద్వాల్ రూరల్ మార్చి 23 (జనంసాక్షి) :** జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా ఆఫీస్ లో భగత్ సింగ్ రాజు గూరు సుఖుదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తి అంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఏల్కూరు రంగన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పరమేష్,మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు రైల్వే ఎంప్లాయ్ తిమ్మప్ప,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు తాటికుంట వెంకటేష్,టీపీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగన్న, ఆటో రామన్న,ఏఐటీయూసీ కార్మికులు,ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కౌకూర్ మస్తాన్ దర్గాలో మాజీ మంత్రి దంపతుల పూజలు



**వనపర్తి, మార్చి23 (జనంసాక్షి):** హైదరాబాద్ మహా నగరంలోని కౌకూరు మస్తాన్ దర్గాలో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన సతీమణి వాసంతి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన రాయిగడ్డ నివాసి తైలం రమేష్ మొక్కుబడి చెల్లింపు సందర్భంగా చేసిన కందూరీలో పాల్గొన్నారు. దర్గా పీఠాధిపతులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులకు సాదరంగా స్వాగతం పలికి సన్మానం చేశారు.అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.లోక కళ్యాణం కొరకు పీఠాధిపతుల చేత ప్రార్థనలు చేయించారు.

# షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

## ప్రగతిశీల యువజన సంఘం



**కృష్ణ, మార్చి 23 (జనం సాక్షి):** షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో పివైల్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పివైల్ (ప్రగతిశీల యువజన సంఘం) జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఆనంద్ మాట్లాడుతూ... బ్రిటిష్ బానిస సంకెళ్లు తెంచి భారత దేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర, స్వేచ్ఛ, సమానత్వం కాంక్షించిన ఉరికంబానీ ముద్దాడి ప్రాణాలనే తృణాప్రాయంగా అర్పించారు. అన్ని అన్నారు. నేడు దేశాని పాలిస్తున్న పాలకులు చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగులు గా నిలబెట్టి మతాల, కులాల పేరుతో గొడవలు రాజేసి నిందితులుగా తయారు చేస్తున్నారు. కాబట్టి దేశ ప్రజలు అలోచించి మన యువకులకు భగత్ సింగ్ స్ఫూర్తి నింపి సరైనా మార్గం లో నడిపించాలని అన్ని అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ, యువత అమెరికా వెలితే ట్రంప్ సంకెళ్ళతో పశువులతో మాదిరిగా దేశంలో వదిలి వెలితే మన ప్రధాన మంత్రి దేశభక్తి ఏమైందో ఆలోచించాలి అన్ని అన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు, మరి ఇప్పటికి ఎక్కడ కూడా ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసి దేశంలో నిరుద్యోగ రెట్ రోజురోజుకు పెరిగిపోతుంది. మరి ఎందుకోసం భర్తీ చేయడం లేదో మనం ఆలోచించాలి.ఈ కుహనా దేశ భక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన బాధ్యత నేటి యువత, విద్యార్థి, ప్రజల మీద ఉంది. భగత్ సింగ్ స్ఫూర్తి ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమం శివశంకర్ మంజునాథ్ కుమ్మరి మల్లికార్జున్ జి మహాదేవ్ తాయప్ప తిప్పయ్య ఎన్ శివకుమార్, వై తిమ్మప్ప, డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా తలసాని అనిల్ రెడ్డి



**ఉర్కొండ మార్చి 23 (జనంసాక్షి) :** మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన జెల్ల జంగమ్మ అనే నిరుపేద వృద్ధురాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. రాచాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు జాకీనాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తక్షణ ఆర్థిక సహాయం 5 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య , కృష్ణారెడ్డి , మాడుగుల లక్ష్మయ్య, నర్సింహ,మల్లేష్, నాగరాజు పలువురు గ్రామస్తులు పాల్గొని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది.

## ఎంపీ రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్



**నర్సాపూర్, మార్చి 23 (జనం సాక్షి) :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు బీజేపీ నేతలు ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్,బీజేపీ జిల్లా నాయకులు బదే బాల్ రాజ్, నారాయణరెడ్డి, అరవింద్ గౌడ్,ఉదయ్ గౌడ్ తోపాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్ లోని ఎంపి నివాసానికి వెళ్లి పూల మాలలు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షునిగా గుండు లక్ష్మణ్

**నారాయణఖేడ్, మార్చి 23 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ



పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర విద్యసేవ విజనాతి విధ్వజ్జన పరిశ్రమం( పిఆర్టి యు) రాష్ట్ర అధ్యక్షులు గా గుండు లక్ష్మణ్ ఎన్నికల సందర్భంగా వారిని ఘనంగా పూలమాలతో వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పిఆర్టి యు సంఘం సభ్యులు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ సభ్యులు ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు మురళి యాదవ్



**నర్సాపూర్, మార్చి 23 (జనం సాక్షి) :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు ఆదివారం నాడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్ గారు,మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్,మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ గారు, అసెంబ్లీ కో కన్వీనర్ సతీష్ యాదవ్, సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజ్ మల్లారెడ్డి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, పట్టణ ఉపాధ్యక్షులు నాగేష్ గౌడ్, బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, రాజు, పాండురంగారెడ్డి ,లక్ష్మణ్ యాదవ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ కుటుంబసభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ చైర్మన్ వై.నరోత్తం



**న్యాల్‌కల్, మార్చి 23 (జనం సాక్షి) :** మండలంలోని ఖలీల్పూల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోపాల్ మాతృమూర్తి మృతి చెందడంతో టిఎస్ఎస్ సిసిడిసి మాజీ చైర్మన్ వై.నరోత్తం పరామర్శించారు. ఆదివారం గ్రామానికి వెళ్లి అనారోగ్యంతో మృతి చెందిన పార్థివ దేహానికి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ బాల్ రాజ్, విపక్ష పార్టీ శ్రేణులు విట్టల్ రెడ్డి, కృష్ణ, సుధాకర్ రెడ్డి, పూర్ణచందర్, సంఘన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాలలో ఎదగాలి

- అడిషనల్ పీపీ ఆత్మ రాములు

**నంగునూరు, మార్చి 23 (జనం సాక్షి) :** పద్మశాలీలు అన్ని రంగాలలో ఎదగాలని సిద్దిపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది దాడుల ఆత్మ రాములు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత సిద్దిపేట జిల్లా అదనపు పీపీగా సీనియర్ న్యాయవాదిగా నియమితులైన సాదుల రాములును పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నంగునూరులో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది సాదుల ఆత్మ రాములు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట్ జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని, తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే కొండా సురేఖ, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి, వారు తనని సిఫారసు చేశారని తెలిపారు.అనంతరం ఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్స్ (ఏఐబిఈ) లో ఉత్తీర్ణత సాధించిన కారంపూరి



రాజేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ అధ్యక్షుడు రచ్చ సిద్దు, గౌరవ అధ్యక్షుడు దాసరి రామలింగం, మాజీ అధ్యక్షుడు దాసరి రవికుమార్, ఆకుబత్తిని రాము, అరగొండ శశికుమార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 25న చేర్యాలలో సీపీఐ శత వార్షికోత్సవ సభ

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల, మార్చి 23 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వంద సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 25న పట్టణంలో వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామ సీపీఐ, ఏఐటీయూసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. వంద సంవత్సరాల సీపీఐ ఎన్నో పోరాటాలు త్యాగాల చరిత్ర కలిగిన పార్టీగా పేద మధ్యతరగతి కష్టజీవుల పక్షాన నిలబడి భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దేశ్ ముఖ్ దొరలను, రజాకారులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన చరిత్ర సీపీఐదే అన్నారు. స్వాతంత్ర్య, తెలంగాణ ఉద్యమాలలో కీలకపాత్ర పోసించిందన్నారు. గొప్ప చరిత్ర కలిగిన సీపీఐ వార్షికోత్సవ సభ ఈనెల 25న చేర్యాల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో



సీపీఐ నాయకులు ఉడుత సత్యనారాయణ, బోయిని రాజు, కడారి కనకయ్య, కోయినేని యాదయ్య, బోయిని మల్లేశం, యాచరేని మల్లేశం, బోయిని యాదయ్య, బూర్గుల వీరయ్య, కోయినేని శ్రీను, కోయినేని మల్లయ్య, కోయినేని కనకయ్య, అమరగొండ రాజు, రేసు యాదయ్య, బోయిని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**చేర్యాల, మార్చి 23 (జనంసాక్షి) :** భగత్ సింగ్ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం చేర్యాల పట్టణంలోని అంగడి బజారులో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండారి సిద్దయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గూడెపు సుదర్శన్, పల్లెల లచ్చయ్య ఎండీ.




అజీమ్, జస్వంత్, సిద్దు, వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మరక్షణే.."బజరంగ్దళ్ ప్రధాన లక్ష్యం..!

**త్రిశూల్ దీక్షను స్వీకరించిన 600 మంది యువకిశోరాలు**

**విహెచ్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రామ్ సింగ్**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 23, (జనం సాక్షి) :** హిందూ ధర్మ రక్షణ, భారత కీర్తిని ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేందుకే యువ కిశోరాలతో బజరంగ్దళ్ ఆవిర్భవించిందని, చత్రపతి శివాజీ, శాంభాజీ మహారాజ్ ల వీర పోరాటం, బలిదానాన్ని స్ఫూర్తిగా స్వీకరించి



ధర్మరక్షణే ప్రధాన లక్ష్యంగా బజరంగ్దళ్ యువ కిశోరాలు ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రామ్ సింగ్, రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ పగుడాకుల బాలస్వాములు మార్గదర్శనం చేశారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వైకుంఠపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బజరంగ్ దళ్ సమావేశం జరిగింది. జరిగిన సమావేశంలో 600 మంది యువ కిశోరాలు త్రిశూల దీక్షను స్వీకరించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ రాష్ట్ర ప్రశిక్షణ ప్రముఖ్ శ్రీధర్ గౌడ్, జయరాంరెడ్డి, ప్రభు గౌడ్, మనోజ్, లక్ష్మణ్, కరుణాకర్, శ్రీకాంత్, తరుణ్, సృజన్, అఖిల్, శివ, తరుణ్, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

# రమణగౌడ్ వాణి దంపతులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు





## హాజరైన ఎమ్మెల్యేలు

**శివ్వంపేట, మార్చి 23 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్ వాణి దంపతుల 25 సంవత్సరాల పెళ్లిరోజు వేడుకలు హైదరాబాద్ నగరంలోని కొంపల్లి శివారులో గల వారి స్వగృహంలో ఆదివారం ఘనంగా జరిగాయి. 14 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో రమణ గౌడ్ కొనసాగుతున్నారు. ప్రస్తుతం శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులుగా రమణ గౌడ్ పనిచేస్తున్నారు. రమణ గౌడ్ –వాణి దంపతుల పెళ్లిరోజు వేడుకలకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎంపీపీ ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, వెల్దుర్తి మాజీ ఎంపీపీ అధ్యక్షులు స్వరూప నరేందర్ రెడ్డి శివ్వంపేట మాజీ జడ్పీటిసి పబ్బా మహేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సర్పంచ్ ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు చిట్కుల్ మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతల కరుణాకర్ రెడ్డి, హాజర్ రాజు, నర్సాపూర్ నియోజకవర్గ యువ నాయకులు చిలుముల శేషసాయిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్రగౌడ్, శివంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, గూడూరు శ్రీ గురుపీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగొని శివ కుమార్ గౌడ్, ప్రముఖ యజుర్వేద పండితులు, శివోపాసకులు శాస్త్రుల వామన శర్మ, ప్రముఖ న్యాయవాదులు అంజిరెడ్డి, గోళీపల్లి హనుమంత్ రెడ్డి, జిన్నారం పెద్దగొని శ్రీనివాస్ గౌడ్, కే హెచ్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కల్లూరి హనుమంతరావు, ఎ దుల్లాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు, గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్య లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజం బిక్షపతి యాదవ్, శివంపేట సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, ములుగు నాగేశ్వరరావు, జగన్ రెడ్డి, తాటి పవన్ గుప్తా, శ్రీశైలం యాదవ్, సూర్యం చౌహన్, గోవింద్ నాయక్, శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, ఉపాధ్యక్షులు వజ్జ రాజు, నటరాజ్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఇసుగారి మల్లేష్, ప్రధాన కార్యదర్శి పోచగౌడ్, కోశాధికారి బుర్రా మహేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి కిషోర్ గౌడ్, ప్రచార కార్యదర్శి పల్లె వీరేష్, కొత్త కుమ్మరి ప్రకాష్, పోల్దాస్ వెంకట్ స్వామి, ఇతర నాయకులు కుమ్మరి హనుమంత్ మురళీ తదితరులు హాజరై రమణ గౌడ్ దంపతులను శుభాకాంక్షలు తెలియజేసి, దంపతులను ఆశీర్వదించారు. వచ్చిన అతిథులకు అందరికీ రమణ గౌడ్ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

## ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, మార్చి 23 (జనం సాక్షి) :** కాంగ్రెస్ కాంగ్రెస్ హయంలోనే నారాయణఖేడ్ అభివృద్ధి చెందిందని, గత ప్రభుత్వం కేవలం ఓటు కోసమే పని చేసిందని అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగు కోసం సబ్సిడీపై పరికరాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కేవలం రైతుబంధు ఇచ్చి రైతులను మోసం చేసిందన్నారు. స్పింగర్లు లిఫ్ట్ ఇరిగేషన్లు ఇవన్నీ కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇవ్వడం జరిగిందన్నారు. గత 9 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నిర్వీర్యం కేవలం ఓటు దండుకోవడం కోసమే రైతుబంధు అని ప్రవేశపెట్టి ఎవరికంటే వారికి పెద్ద భూస్వాములకు బీడు భూములకు సినిమా యాక్టర్లకు, రియల్ స్టేటస్ లకు రోడ్డు విస్తీర్ణంలో భూమి కోల్పోయిన వారికి కూడా రైతుబంధు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజాధనాన్ని వేలకోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారన్నారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి ఇదంతా దుబార కాకూడదని నిజమైన ఎవరైనా రైతులు ఉంటే వారికే వ్యవసాయ పెట్టుబడి ఇవ్వాలని ఎకరానికి 5 వేల కు పెంచి 6000 ఇవ్వడం జరిగిందన్నారు. భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి ?12,000 ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఏమైన టెక్నికల్ ప్రాబ్లం ఉంటే వారికి కూడా ఇవ్వడం రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉగాది నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దొడ్డు బియ్యం తినకుండా బ్లాక్ మార్కెట్ రిసైక్లిన్ చేసి మళ్లీ ఆ బియ్యమే పంపడం జరిగిందన్నారు. బియ్యాన్ని మార్కెట్లో అమ్ముకుంటున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం ఇవ్వడానికి శ్రీకారం చుట్టారన్నారు. ముస్లింల సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలు ఈనెల 31 నాడు రంజాన్ పండుగ ఉండడంతతో ఈనెల 27 ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు, డిన్నర్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒకరు పాల్గొనాలని కోరారు.

# కల్ బేమల్‌లో విద్యుత్ ప్రమాదం

- కుటుంబ సభ్యులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం



**న్యాల్‌కల్, మార్చి 23 (జనం సాక్షి) :** మండలంలోని కల్బేమల్ గ్రామంలోని దళిత వాడలో శనివారం రాత్రి విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు రోజులుగా ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కురుస్తున్న వర్షాలతో.. కాలనీలోని మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాణిక్, శిరోమణిలకు చెందిన ఇండ్ల సమీపం వద్ద శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఉన్నట్టుండి విద్యుత్ తీగలు నేల వారాయి. ఇంటి పైకప్పు కు సమీపంలో ఉన్న ఇనుప కడ్డీలకు ఎర్తింగ్ విద్యుత్ తీగ తగలడంతో ఒక్కసారిగా మంటలు ఏర్పడ్డాయి. దీంతో మాణిక్ స్వగృహంలో పంటలు ఏర్పడ్డాయి. అట్టి సమయంలో మాణిక్ మినహా కుటుంబ సభ్యులందరూ ప్రార్థనలు చేసేందుకు చర్చికి వెళ్లడంతో కుటుంబ సభ్యులందరికీ తృటిలో ప్రాణాపాయం తప్పింది. మంటలు ఆర్పేందుకు అగ్నిమాకపాక యంత్రం సకాలంలో రాకపోవడం, అందుబాటులో లేని కారణంగా తీవ్రంగా నష్టం వాటిల్లిందని బాధితులు మాణిక్, శిరోమణిలు వాపోయారు. ఈ మేరకు బాధితులు స్థానిక హదునూర్ పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యేలు



**శివ్వంపేట, మార్చి 23 (జనంసాక్షి) :** మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వై. రాజా రమణాగౌడ్ నూతన గృహ ప్రవేశం ఆదివారం హైదరాబాద్ నగరం కొంపల్లిలో ఘనంగా జరిగింది. ఆ తర్వాత ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతము, ఇతర పూజలకు, అలాగే రమణ గౌడ్ దంపతుల 25 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు కూడా ఘనంగా జరుపుకున్నారు. ఈ శుభకార్యాలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలు బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి రమణా గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా దంపతులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చంద్రా గౌడ్, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు మండల రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ ములుగు నాగేశ్వరరావు, అనంతరెడ్డి, కిషోర్ గౌడ్, ఎల్లయ్య, ఎన్. దశరథ, నర్సాపూర్ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యంగౌడ్ , సూరారం నర్సింలు, ప్రసాద్, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## నేడు పటాన్‌చెరులో ఇఫ్తార్ విందు

◆ ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



**పటాన్చెరు, మార్చి 23 (జనంసాక్షి) :** ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ మాసం పురస్కరించుకుని సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గత 25 సంవత్సరాలుగా. ప్రతి ఏటా ముస్లిం సహెూదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంగా జమున తెహజీబ్ సంస్కృతికి పటాన్చెరు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నీట మునిగి..బాలుడు మృతి



**పాపన్నపేట, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని మల్లంపేటలో ఆదివారం వెలుగు చూసింది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.గ్రామానికి చెందిన కుర్మ దుర్గయ్య (12) శనివారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు.స్నానం చేసేందుకు స్థానిక రెడ్ల చెరువు లోకి దిగాడు.ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు.సాయంత్రం తిరిగి ఇంటికి రాక పోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు.ఆదివారం చెరువు వద్ద వెతుకుతుండగా దుర్గయ్య దుస్తులు కనిపించాయి.అనుమానం వచ్చి చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది.దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## అకస్మాత్తుగా మరణించిన కుమ్మరి శ్రీనివాస్

### కుమ్మరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**కౌడిపల్లి, మార్చి 23 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం 108 అంబులెన్స్ డ్రైవర్ కుమ్మరి శ్రీనివాస్ శనివారం మధ్యాహ్నం సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది వారి అంత్యక్రియల నిమిత్తం కౌడిపల్లి మండలం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందజేయడం జరిగింది. కౌడిపల్లి మండలం కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు మొగులయ్య, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నర్సింలు, గంగయ్య, కుమ్మరి సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు అంత్యక్రియలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 23 (జనం సాక్షి) :** మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు (వకిల్ సబ్) జన్మదినం సందర్భంగా ఎంపీని మెదక్ జిల్లా బిజెపి నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీని గజమాలతో ఘనంగా సన్మానించారు. కేక్కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ న్ రెడ్డి ,శ్రీనివాస్, శంకరంపేట అధ్యక్షుడు పోగుల రాజు, హావేలి ఘన్ పూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సన్నీ బంటి, రాహుల్ బబ్లు వంశీ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి నాటకానికి ఆదరణ

◆ వేలాదిక తరలివచ్చిన జనం

**రాయికోడు, మార్చి 23 (జనం సాక్షి) :** మండల పరిధిలోని రాయికోడ్ చౌరస్తాలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నాటకం మూడవ భాగం కార్యక్రమమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నాటక ప్రదర్శనను తిలకించేందుకు మండలంలోని రాయికోడ్ మండలమే కాకుండా న్యాల్కల్ ,జర సంఘం, మునిపల్లి ,వట్పల్లి, తదితర మండలా ప్రేక్షకులు వేల సంఖ్యలో హాజరయ్యారు. నాటక ప్రదర్శన వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాటక కార్యక్రమం మూడవ భాగంలో శ్రీ జమదగ్ని మహారాజుకు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మేనబావలైన కర్తవీరులు



బాణాలతో వధించగా ఎల్లమ్మతల్లి తీవ్ర దుఃఖంలో మునిగి తేలుతుంది. పచ్చి కుండతో పాల బోనం ఎత్తుకొని స్టేజి వద్దకు భాజా భజంతులతో వచ్చిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. తథానంతరం ఎల్లమ్మ దేవికి పరశురాముడు, చిటికెలయ్య, జంపలయ్య, డొక్కలయ్య, అనే నలుగురు కుమారుల తోపాటు సిరియాల గౌరమ్మ అనే ఒక కుమార్తె జన్మిస్తుంది ఈ ప్రదర్శనను అందరు చాలా భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈనెల 24న నాలుగో బాగము కార్యక్రమం, 26న 5వ భాగం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి నాటక భాగము రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాటక మండలి సభ్యులు, హార్మోనియం తబలా మాస్టార్లు ,చిమ్మాపూర్ పెద్దలు, ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

◆ 35 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న విద్యార్థులు

◆ చదువు నేర్పిన గురువులకు ఘన సన్మానం

**చేర్యాల, మార్చి 23 (జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ జడ్పీహెచ్ఎస్ బాలుర, జీజేఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1989-1990 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు కలిసికట్టుగా ఉండాలని ఎల్లప్పుడూ ఆశీర్వాదం ఉంటుందని ఆకాంక్షించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు సేవలను గుర్తించుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి రామచంద్రమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అధ్యక్షులుగా



ఎర్రబెల్లి సుదీర్, ఉప్పల ప్రేమ్ కుమార్ వ్యవహరించారు. అనంతరం కార్యక్రమ నిర్వహణకు అందరిని సమీకరించి సహకరించిన అవుశర్ల నర్సింహులు, సన్మానానికి ఆర్థికంగా సహకరించిన దుద్దేళ్లకృష్ణను తోటి మిత్రులు ఘనంగా సన్మానించారు. మృతి చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంతాపం తెలుపగా చివరగా వందన సమర్పణ చంద్ర శేఖర శర్మ తెలపడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# డిహెచ్‌పిఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

◆ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంగమేశ్వర్

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 23 (జనం సాక్షి) :** దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్)మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం టిఎన్జీఓ భవన్ లో డిహెచ్‌పిఎస్ జిల్లా మూడో మహాసభలు ముగిశాయి. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా బి. సంతోష, ఉపాధ్యక్షులు గా కిషన్, శ్రీనివాస్, ఎర్ర దాసు, లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్, సహాయ కార్యదర్శులుగా బిక్షపతి, వినయ్ లను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష, సంగమేశ్వర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన భూమిలేని దళితులందరికి భూమి ఇవ్వాలన్నారు. జిల్లాలోని





సంక్షేమ హాస్టల్స్ లో మౌళిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి,ఏఐటియూసి జిల్లా కార్యదర్శి నందం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, దినాకర్, డి హెచ్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

◆ మహిళా రైతులు మాత్రమే అర్హులు

◆ మండల వ్యవసాయ అధికారి బి.గీత

**నంగునూరు, మార్చి 23 (జనం సాక్షి) :** వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎంఏఎం పథకం కింద 50 శాతం రాయతీపై అందించే వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతులుభూమి మహిళల పేరు మీద పట్ట ఉండాలి.దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.గీత తెలిపారు. ట్రాక్టర్ సంబంధిత పనిముట్ల కోసం ట్రాక్టర్ కల్గిన రైతులు ట్రాక్టర్ ఆర్సీ మహిళ పేరు మీద కానీ భర్త పేరు మీద కానీ ఉండాలి.మాత్రమే అర్హులని తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, మౌల్డ్ బోర్ట్ నాగళు ్ళ,కల్టివేటర్లు, కేజ్ వీళ్ళు,డిస్క్ హారో, సీడ్ కమ్ ఫర్టి డ్రిల్ పరికరాలుఅందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్యాటరీ పవర్ స్ప్రేయర్ కు రూ. 1,000లు, పవర్ స్ప్రేయర్ కు రూ. 9వేలు, మౌల్డ్ బోర్ట్ నాగళ్ళు,కల్టివేటర్లు, కేజ్ వీళ్ళు, డిస్క్ హారో పనిముట్టుకు రూ. 19,318లు రాయితీ లభిస్తుందన్నారు. నంగునూరు మండలానికి ఎనిమిది బ్యాటరీ స్ప్రేయర్లు మంజూరు కాగా, వీటిలో రెండు ఎస్సీలకు, ఒకటి ఎస్టీలకు, అయిదు జనరల్ కేటగిరికి చెందిన రైతులకు కేటాయించినట్లు చెప్పారు.

# బిజెపి నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీ డీకే.అరుణ

**గద్వాల్ రూరల్ మార్చి 23 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోనిపట్టణంలోని ఎస్వి ఈవెంట్ హాల్లో జిల్లా బీజేపీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణతో పాటు ఆదోని ఎమ్మెల్యే పార్థ సారధి,నగర్ కర్నూల్ బిజెపి కాంటెస్టన్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్,పార్టీ జనరల్ సెక్రటరీ డీకే.స్నిగ్ధారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. డీకే.అరుణ మాట్లాడుతూ తెలంగాణాలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే ఆ గెలుపును ఎవ్వరు ఆపలేరు కార్యకర్తలు ఆత్మ విశ్వాసంతో పనిచేయాలి నూతన అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో కార్యకర్తలు అంతా కష్టపడి పని చేయాలి జిల్లా నూతన కమిటీకి,నూతన అధ్యక్షులు రామాంజనేయులుకు అభినందనలు బుత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయాలి.70 వేల ముస్లింల ఓట్లు ఉన్న ఆదోనిలో బిజెపి ఎమ్మెల్యే గా పార్థసారధి గెలిచి వచ్చారు.పార్థ సారధి గెలుపును స్ఫూర్తిగా గద్వాల ప్రజలు బిజెపి పార్టీని బలపర్చాలి గత ఎంపీ ఎన్నికల్లో 20 వేల మెజారిటీ ఇచ్చి ఇప్పటికే గద్వాలలో బీజేపీ విజయం తధ్యం అని కార్యకర్తలు నిరూపించారు.కాంగ్రెస్ పనైపోయింది బిఆర్ఎస్ పార్టీ అరాచకాలను వద్దనుకుని కాంగ్రెస్ను గెలిపించారు కానీ అధికారం కోసం పాకులాడే పార్టీ బీజేపీ కాదు మన దేశం కోసం,ఇక్కడి ప్రజల ఆర్తిక ప్రగతి కోసం పని చేసే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే మన ప్రధాని నరేంద్ర మోడీ కరోనా సమయంలో ప్రపంచమే కూడేలు అయినా ఈ దేశ ఆర్థిక వ్యవస్థని నిలబెట్టిన నాయకుడు మోడీ.రైతులు,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న నాయకుడు మోడి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు కిసాన్ సమ్మాన్ యోజనా,సబ్సిడీ ఎరువులు ఇస్తున్నాం. మీరేం ఇచ్చారు కాంగ్రెస్ అరకొరగా రునమాఫీ చేసి అయిపొయింది అంటోంది రైతు భరోసా పూర్తి చేయలేదు కేంద్రం పైసలతోనే గ్రామాల్లో వేస్తున్న సిసి రోడ్లు మేము ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుంటాము గత సర్కారులానే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నడుస్తున్నారు.ప్రజా సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో వీళ్ళకు సోయి లేదు.నేను ఎక్కడికి పోలేదు మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్నప్పటికీ ఎల్లపుడు మీకు ఫోన్లో అందుబాటులోనే ఉంటాను.ఒక్క ఫోన్ కాల్ తో వచ్చి వాల్లిపోత మీరు కష్టపడి పని చేయండి మీకు నేనున్నా కార్యకర్తల్లో ఓవర్ కాన్ఫిడెన్స్ ఉండొద్దు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పని చేయాలి.జిల్లా అధ్యక్షుడుగా రామాంజనేయులు అందరిని కలుపుకు పోవాలి ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై గలామెత్తాలి.పార్త సారధి మాట్లాడుతూ ఎంపీ డీకే అరుణ మీకు నాయకురాలిగా ఉండటం మీ అదృష్టం అరుణమ్మ ఒక్క గద్వాల నాయకురాలే కాదే ఢిల్లీ స్థాయిలో పేరున్న నాయకురాలు అరుణమ్మ ఆధ్వర్యంలో గద్వాలలో బిజెపి గెలుపు ఖాయం.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జయలక్ష్మి, గద్వాల ,అల్లంపూర్ పోటీచేసిన అభ్యర్థి లు బలిగేరా శివారెడ్డి,రాజగోపాల్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, మండల నాయకులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన నాయకులు



**జడ్చర్ల మార్చి 23 (జనం సాక్షి):** మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంపీ డీకే అరుణ నిధులతో ఎన్.ఆర్.జి.ఎస్ ప్రోగ్రాం ద్వారా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి బిజెపి నాయకులు భూమి పూజ చేశారు. ఆదివారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మండల నాయకులు శివ శంకర్ రెడ్డి, గ్రామ నాయకులు మురళి నాయక్, మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, గ్రామస్తులు గోవింద నాయక్ తదితరులు ఉన్నారు.

# రేషన్ కార్డుతో ముడిపెట్టకుండా రాజీవ్ యువ వికాసం దరఖాస్తు స్వీకరించాలి

- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



**మఖ్తల్, మార్చి 23 (జనంసాక్షి) :** నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి కల్పించుటకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేయుటకు రేషన్ కార్డుతో ముడి పెట్టడం వలన రేషన్ కార్డు లేని పేదలు ఎంతో ఆందోళనకు గురవుతున్నారని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు స్వీకరించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడి కూడా 14 నెలలు గడిచిన ఎటువంటి నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదన్నారు. రాజీవ్ యువ వికాస్ పేరిట నిజమైన అర్హులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డులు కొత్తగా పెళ్లి చేసుకున్న జంట పాత రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోతే కొత్తవి ఇస్తాము అనగానే అందరూ పాతరేషన్ కార్డులో వాళ్ళ పేర్లను తొలగించుకున్నారని ఇప్పటివరకు నూతనంగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసిన వారికి ఇవ్వకుండా ఎన్నాళ్లు తిప్పించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డు లేకపోవడంతో రాజీవ్ యువ కిరణం అప్లికేషన్ లో రేషన్ కార్డు లేకపోవడంతో ఆదిలోనే రిజెక్ట్ అవుతుందని దీని దృష్టిలో ఉంచుకొని వెంటనే నూతన రేషన్ కార్డులైనా జారీ అయిన తర్వాతనైనా రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రేషన్ కార్డుతో సంబంధం లేకుండానైనా దరఖాస్తు స్వీకరించాలని కోరారు.



# ఆర్థిక సహాయం చేసిన పదవ తరగతి స్నేహితులు

**వీపనగండ్ల, మార్చి 24 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ మీసాల వీరస్వామి గత కొన్ని నెలల క్రితం కాలు ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యులు కుడికాలు తొలగించారు. విషయం తెలుసుకున్న 1999 – 2000 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు తమ మిత్రునికి 20 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ మా పదవ తరగతి స్నేహితులలో ఎవరికి ఎలాంటి సహాయం చేయడానికి మేమంతా కలిసికట్టుగా ఉంటామని అన్నారు. ఆర్థిక సహాయం అందుకున్న వీరస్వామి, కుటుంబ సభ్యులు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా సంస్థ చైర్మన్ ఏల్కూరు శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, యువరాజ్ బలరాం, విగ్నేష్, సువర్ణ, కురుమయ్య, చిన్ని కృష్ణ, మహేష్, డి కృష్ణ తదితర మిత్రులు పాల్గొన్నారు. కుటుంబానికి జీవనాధారమైన మిత్రునికి ఆరోగ్య సమస్యలతో కాలు తొలగించడం వలన జీవనాధారం కష్టతరం అవుతుంది కావున ప్రభుత్వం ఆర్థిక పరంగా ఆదుకుంటే బాగుంటుందని కోరారు.

# సుభాష్ యూత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదానం

- మహనీయుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి
- సేవాభారతి జిల్లా ఆధ్యక్షులు ఆకుతోట సాయిబాబు




**నాగర్ కర్నూల్, ఆర్సీ, మార్చి 23(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్, రాజుగురు, సుఖ్ దేవ్ ల బలిదాన దివస్ మరియు ఆర్ ఎస్ ఎస్ సినియర్ ప్రచారక్ పటోళ్ళ రాంరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి దగ్గర సుభాష్ యూత్ మరియు ఆర్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో సుభాష్ యూత్ సభ్యులు, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు మరియు, ఈదమ్మ గుడి కాలని యువకులు 50 మందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సేవాభారతి జిల్లా ఆధ్యక్షులు ఆకుతోట సాయిబాబు ప్రసంగిస్తూ రక్తం దానం చేసి ఆపద సమయంలో ఎంతోమంది జీవితాలను ఆదుకునే బాగ్యం దక్కినందుకు అదృష్టవంతులుగా బాపాంచాలని అన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. దేశంకోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజుగురు, సుఖ్ దేవ్ లాంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంద పుల్లారెడ్డి, డాక్టర్ రోపిత్, ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంఘచాలక్ ఏమిరెడ్డి శ్రీనివాస్, విభాగ్ కార్యవాహ పత్తికొండ రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్వెస్టిగేషన్‌లో డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ ప్రతిభ

- జీవిత ఖైదు శిక్షలో నాగర్ కర్నూల్ డిఎస్పికి ప్రశంస పత్రం



**నాగర్ కర్నూల్, ఆర్సీ, మార్చి 23(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ ఒక హత్య కేసులో నిందితులకు జీవిత కారాగార శిక్ష విధించడంలో కీలక పాత్ర పోషించి ప్రతిభ చూపించిన నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. 2012 సంవత్సరంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో అప్పట్లో అక్కడ పోలీస్ శాఖలో పనిచేసిన ప్రస్తుత నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ అప్పట్టి హత్య కేసులో ఐపిసి సెక్షన్ 302,201,379 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని ఇంటరాగేషన్ చేపట్టి హత్యకు గల సాక్షాధారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టడం వల్ల అట్టి హత్య కేసులో నిందితులకు జీవిత కారాగార శిక్ష విధించిన నేపథ్యంలో హైదరాబాదులోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన రివార్డు మేళలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ కు ఈ ప్రశంస పత్రం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అందజేశారు. పోలీస్ శాఖలో అనేక కీలక కేసుల్లో తమ కర్తవ్యాన్ని బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు వన్నెతెచ్చిన డిఎస్పి సేవలను రాష్ట్రస్థాయి పోలీస్ అధికారులు ప్రశంసిస్తూ సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.



# విశ్వనామ సంవత్సర పంచాంగం ప్రారంభం

**తెల్కపల్లి మార్చ్ 23 (జనం సాక్షి) :** తెలకపల్లి మండల కేంద్రంలోని శ్రీ త్రిముఖదుర్గాదేవి ఆలయప్రాంగణంలో భాగ్య నగర వాస్తవ్యులు బ్రహ్మ శ్రీ రాళ్ళ బండి లంకేశ్వర సిద్ధాంతి గణించిన విశ్వావసు నామ సంవత్సర సూర్య సిద్ధాంత విశ్వ కర్మణ పంచాంగాన్ని ఆదివారం పూజ చేసి పురోహితుల సమక్షం లో ప్రారంభించి ఆవిష్కరించినట్లు ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీమారోజు ఉమాపతి ఆచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమములో పురోహితులు బ్రహ్మశ్రీ పోలోజు రామచార్యులు మారోజు ఉమాపతి ఆచార్యులు తుమ్మోజు శ్రీనివాసా ఆచార్యులు చింతోజు శ్రీనివాసా చార్యులు గన్నోజు రాఘవేంద్ర చార్యులు తుమ్మోజు యాదయ్య చార్యులు కాసోజు వెంకటా చార్యులు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నారాయణపేట టౌన్ లో, గవర్నమెంట్ హాస్పిటల్ ముందు, మాస్ లైన్ జెండా కాడ భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కెంచనారాయణ మాట్లాడుతూ ఈ కుహనా దేశభక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన బాధ్యత నేటి యువత, విద్యార్థి, ప్రజల మీద ఉంది. భగత్ సింగ్ స్ఫూర్తి ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ టౌన్ నాయకులు రామకృష్ణ,నరసింహ,అంజి, నజీర్,సతీష్, శ్రీకాంత్, లక్ష్మణ, దేవేందర్, మహమ్మద్, నజీర్ తో పాటు






తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల, మార్చి 24 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల గోపాల్ దీన్నె గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ 94 వ వర్ధంతిని చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాట ఉద్యమంలో దేశ స్వతంత్రం కోసం సాయిధ పోరాటాన్ని ఎంచుకొని అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప స్వతంత్ర వీరులను అన్నారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, రాముడు, చంద్రయ్య, కురుమయ్య, రామ్ రెడ్డి, శ్రీకాంత్, బాలయ్య, గోపాల్, కృష్ణయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక

**పెబ్బేర్ మార్చి 23 (జనం సాక్షి) :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ విద్యాలయం 2006-07 పదవ తరగతి పూర్తిచేసుకుని 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం విద్యార్థులు పూర్వ దినోత్సవాన్ని జరుపుకున్నారు. స్థానిక సహారా ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . విద్యార్థులు అందరు కలుసుకుని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకొని సరస్వతిదేవి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2006 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు .అనంతరం పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకుని సుఖసంతోషాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, బాలరాజ్, ఎల్ రాజశేఖర్, వెంకటేష్, సూర్య కర్ణ,రాఘవేందర్ గౌడ్, శాంతన్న, సరస్వతి, సునీత పూర్వ విద్యార్థులు ప్రవీణ్ కుమార్, రామస్వామి, భాను ప్రకాష్, ఎల్లయ్య, మల్లికార్జున్, శివకుమార్, రమేష్ రఘువర్ధన్, మేఘన, జ్యోతి, గౌతమి, నాగలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 24న చింతలముని, నల్లారెడ్డి ఉత్సవాలు ప్రారంభం



**మల్దకల్ మార్చి 23(జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో ఈనెల 24 నుండి 25వ తేదీ వరకు చింతల ముని నల్లారెడ్డి ఉత్సవాలు ప్రారంభ మవుతాయని నిర్వాహ కులు చంద్రశేఖర్ రెడ్డి, పూజారులు తెలిపారు. ఈనెల 24న సోమవారం ఉదయం 10 గంటలకు బిందె సేవ, సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం రాత్రి 7 గంటలకు రథోత్సవం జరుగును. రథోత్సవాన్ని గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు లాగి తిరిగి యధా స్థానానికి చేరుకుంటుంది. 25న దాసంగాలు,పారువేట సాంస్కృతి కార్యక్రమాలు భజనలు జరుగుతాయి. దేవాలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. గద్వాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కర్నూల్,రాయచూర్,గద్వాల్ పాల్వాయి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఈ ఉత్సవాలు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో జరుగును.

# ఎరుకల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి నారాయణపేట జిల్లా కేంద్రంలో చిన్న పిల్లల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆదివారం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడు తూ సంఘం తరఫున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించ డం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులోనూ జిల్లా కేంద్రంలో ఏకలవ్య భవనము, ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు అందరం ఐక్యంగా కృషి చేద్దామని అన్నారు. చలి వేంద్ర ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా నాయకులు రామ కృష్ణ,రవికుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రారంభానికి ముఖ్య అతిథు లుగా ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు వై పాతపల్లి నరసింహ గౌరవ అధ్యక్షులు రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా నాయకులు రామకృష్ణ,అశోక్ కుమార్,రవి,నారాయణ,రమేష్, బసప్ప, కురుమప్ప, నవీన్, కాశప్ప, కుమార్ మండల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇండ్లను సందర్శించిన ఎంఈఓ



**మల్దకల్ మార్చి23 (జనంసాక్షి) :** మండల పరిధిలోని మల్దకల్,పెద్దొడ్డి గ్రామములలోని మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఇండ్లకు,వసతి గృహము (ఎస్సీ హాస్టల్ )వెల్లి వారు చదువు చున్నారా లేదా అని ఎంఈఓ సురేష్ పరిశీలించారు. విద్యార్థుల తల్లి తండ్రులను,హాస్టల్ వార్డెన్ ను కలిసి పరీక్షలు పూర్తి అయ్యేవరకు వారము రోజులు విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంటూ సమయం వృథా చేయకుండా మిగతా పరీక్షలు చక్కగా వ్రాసే విధముగా చూడమని ఆదేశించారు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు ప్రతి విద్యార్థి ఇంటికి వెల్లి సందర్శించారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈయన వెంట ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న ఫ్యామిలీ గ్రూప్ అసోసియేషన్



**వీపనగండ్ల, మార్చి 24 (జనం సాక్షి) :** కుటుంబ సంబంధాలు అంతరించిపోతున్న రోజులలో కుటుంబ విలువలను తెలియజేస్తూ ఏర్పడిన ఫ్యామిలీ మెంబర్స్ గ్రూప్ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం కుమార్ అధ్యక్షతన సమావేశమైన ఫ్యామిలీ మెంబర్స్ గ్రూప్ అధ్యక్షునిగా ఉపాధ్యాయుడు జొల్లు గంగన్న ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఉపాధ్యాయుడు రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా ఫ్యామిలీ గ్రూప్ లోని కుటుంబాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా మానసికంగా, ఆర్థికంగా ఎలాంటి సమస్యలనైనా చర్చించుకుని కలిసి ఉంటామని తెలిపారు. ఒక ఫ్యామిలీ గ్రూపులోనే కాకుండా బయట కుటుంబాలలో ఎవరికైనా సమస్య ఉంటే మా గ్రూపు నుండి సహాయం చేయడానికి మా వంతుగా ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు. ఈ గ్రూపులో ఉపాధ్యాయుడు డి రాధాకృష్ణ, బలరాం, కురుమయ్య, బోరెల్లి వెంకటేష్, వంశీకృష్ణ, కురుమయ్య, కృష్ణ, మధు, మోహన్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం భూముల పరిశీలన



**మక్తల్, మార్చి 23 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణ శివారులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం గోలపల్లి శివారుతోపాటు కర్ని రోడ్ లోని స్టేజ్ 2 పంప్ హౌస్ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పరిశీలించారు. దాదాపు 200 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు తహసిల్దార్ సతీష్, ఏఈ నాగశివ, నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, ఎ.రవికుమార్, కావలి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం



**మక్తల్, మార్చి 23 (జనంసాక్షి) :** సినీ నటుడు గ్లోబల్ స్టార్ రాంచరణ్ జన్మదినం పురస్కరించుకొని ముందస్తుగా రాంచరణ్ టీమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుబంధంతో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి లో డా.మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం విజయవంతమైంది. ఇందులో భాగంగా మెగా అభిమానులు, సామాజిక స్పృహ కలిగిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు. దాదాపు 50 మందికి పైగా రక్తదానం చేశారని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఆసుపత్రి వైద్యులు రాజేష్ గౌడ్, రాజు, హన్మంతు, బాల్ రెడ్డి, రామన్న గౌడ్, భీమేష్, శ్రీను, లోకేష్, శ్యామ్, వెంకటేష్, చెన్నయ్య గౌడ్, రవి, గోవింద్, శివప్రసాద్ రెడ్డి, అరవింద్, అంజి, మెగా అభిమానులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాటం యువతకు స్ఫూర్తి

### సిపిఎం జిల్లా కార్యదర్శి రాములు



**జడ్చర్ల మార్చి 23 (జనం సాక్షి):** నేటి యువత భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు అన్నారు. జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రాములు హాజరై భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని



నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం పోరాట పటిమతో బ్రిటీష్ పాలకులకు ముచ్చెముటలు పట్టించిన మహాయోధుడు భగత్ సింగ్ అని, భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత దేశ భద్రత కోసం పోరాటం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి, జగన్, కార్యకర్తలు జయ రాములు, జంగయ్య, యాదయ్య, సాయిలు, శ్యాంసుందర్, రమేష్, మహేష్, శేఖర్, కరుణాకర్, ప్రసాద్, నాగయ్య, శ్రీశైలం, కార్తీక్ తదితరులు ఉన్నారు.



## లోవల్టేజ్ విద్యుత్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి

**వనపర్తి బ్యూరో మార్చి 23 జనంసాక్షి :** వనపర్తి మున్సిపాలిటీ 12 వార్డు రాజనగరంలో గతంలో మూడు 15 కే.వి ట్రాన్స్ఫార్మరాలు ఉండటంవల్ల లో ఓల్టేజి వల్లా విద్యుత్ సమస్య ఏర్పడేది. ఈ సమస్య పరిష్కారానికి రాజనగరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి, వెంటనే మూడు 25 కెవి ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ అధికారులతో మాట్లాడి విడుదల చేయించారు.రాజనగరం బీసీ కాలనీలో ,ఎస్సీ కాలనీలో, స్కూల్ దగ్గర . పాత వాటిల్లో కొత్త వాటిని బిగించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ వార్డులో ఉన్న విద్యుత్ సమస్యను తీర్చినటువంటి ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి,బాల్ రెడ్డి,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి నక్కరాజు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్త గొల్ల శ్రీనివాసులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పెండెం కురుమూర్తి యాదవ్, నక్క వెంకటేష్, బండి నక్క వెంకటేష్ తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల్ రూరల్ మార్చి 23(జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రములోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆదివారం కళ్యాణలక్ష్మి,షాది ముబారక్,సిఎమ్ఆర్ఎఫ్ 900 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే చాలా ఆలస్యమైన కళ్యాణలక్ష్మి,షాది ముబారక్,సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను ఏప్రిల్ నెలలో ఇచ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగము నిర్ణయించగా ఆలా కాదు ఈ నెలలో రంజాన్, ఉగాది రెండూ ముఖ్య మైన పండుగలు ఉండటంతో ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 900 చెక్కులను అందజేస్తున్నామని వారం పది రోజుల్లో హిందూ ముస్లింలకు అత్యంత ముఖ్యమైన పండుగలు ఉన్నందున లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందోత్సవాల మధ్య పండుగలు జరుపుకునేందుకు ఈ చెక్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడాకారులను సన్మానించిన సీఐ



**మక్తల్, మార్చి 23 (జనంసాక్షి) :** జాతీయస్థాయి సైకిలింగ్, షూటింగ్ బాల్, టెన్నికాయిట్ క్రీడలలో బంగారు పతకాలు, వెండి పతకాలు సాధించిన క్రీడాకారిణులను, క్రీడాకారులను ఆదివారం మక్తల్ సీఐ సీఐ రామ్ లాల్, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, షూటింగ్ బాల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు శాలువా, మెమెంటో, మెడల్, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అభినందించారు. సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ఆడే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల వలన మానసిక ఉల్లాసము, సమాజంలో గౌరవం, శారీరకద్రుడత్వము, సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని తెలిపారు. బి.గోపాలం రిటైర్మెంట్ తర్వాత కూడా క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తూ, స్వంత ఖర్చులతో జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి క్రీడలకు పంపడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, కార్యదర్శి రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పీఈటీలు ఆర్. స్వప్న, దేవమ్మ, శ్రీలత, అనూష, గాయత్రి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నివాళి



**వీపనగండ్ల, మార్చి 24 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ సతీమణి సుర గౌని రాధమ్మ నిన్న మృతి చెందారు.స్వగ్రామం తూముకుంట లో రాధమ్మ అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. రాధమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు భూమిపూజ చేసిన మాజీ సర్పంచ్



**మల్దకల్ మార్చి23 (జనంసాక్షి)** మండల పరిధిలోని శేషంపల్లి గ్రామంలో గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఆదివారం ఎన్ఆర్ఈజిఎస్ పథకం ద్వారా 10లక్షల నిధులతో సీసీ రోడ్డుకు శేషంపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్ గ్రామంలో సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ప్రతాప్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం క్రింద గ్రామానికి 10 లక్షలు సీసీ రోడ్లకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.గ్రామంలో వర్షాకాలం వచ్చిందంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో మా గ్రామానికి సీసీ రోడ్లకు నిధులు మంజూరు కావడంపై ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్ గ్రామ ప్రజలు,మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మల్లికార్జున్



**జడ్చర్ల, మార్చి 23 (జనం సాక్షి):** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు మల్లికార్జున్ ఆదివారం హైదరాబాద్ లో ప్రీతమ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రీతమ్ మాట్లాడుతూ ఎస్సీ సెల్ కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## తప్పిపోయిన బాలుడిని గుర్తించిన పోలీసులు



**కొమురవెల్లి జనం సాక్షి :** కొమురవెల్లి బ్రహ్మోత్స వాలు చివరి ఆదివారం సందర్భంగా గోవిందారం గ్రామం జగిత్యాల జిల్లా తల్లిదండ్రులతో దేవుని దర్శనానికి వచ్చిన కాంజర్ల ప్రణవ్ తండ్రి సాయి చరణ్, వయస్సు 10 సంవత్సరాల అబ్బాయి కొమురవెల్లి జాతరలో తప్పిపోయి తిరుగుచుండగా కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్ కొమరవెల్లి ఎస్ఐ రాజు అబ్బాయిని కంట్రోల్ రూమ్ పోలీస్ కంట్రోల్ రూమ్ కి తీసుకొని వచ్చి పబ్లిక్ అడ్రస్ ఇన్ సిస్టం ద్వారా అనౌన్స్ చేసి అబ్బాయి తల్లిదండ్రులు రాగానే విచారణ చేసి అబ్బాయిని అప్పగించడం జరిగింది.